క్లుప్తంగా

ఘనంగా గోపూజ



గుండుగొలనులో ఆలయం వద్ద గోపూజ చేస్తున్న భక్తులు

భీమడోలు: దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని గుండుగొలనులో వేంచేసియున్న అతి పురాతన దేవాలయంగా పేరొందిన సీతారామస్వామి ఆలయంలో శ్రీరామనవమి కల్యాణోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండ గంగరాజ్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు సుధీర్ ఆచార్యులు పర్యవేక్షణలో ఉత్సవాలు కనుల వేడుకగా నిర్వహించారు. ముగింపును పురస్కరించుకుని ఆలయం వద్ద గోపూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన 4వేల మంది భక్తులు పాల్గొన్నారు.

హనుమజ్జయంతి ఉత్సవాలపై సమీక్ష

పెదపాడు: అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంత్యుత్సవాల ఏర్పాట్లపై బుధవారం గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మే 9 నుంచి 14 తేదీ వరకు వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని దేవాలయశాఖ చైర్మన్ నెర్సు నాగభూషణం తెలిపారు. ఈనెల 7న గ్రామ పెద్దలతో మరో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన కనకదుర్గాప్రసాద్, మాజీ జెడ్పీటీసీ సుంకర సుభాష్ చంద్రబోస్, నారికమిల్లి దుర్గాప్రసాద్, మాజీ డైరెక్టరు మేడేపూడి రామ్మోహనరావు, తాడి రంగారావు, మల్లెల సామ్రాజ్యం, సవలా పురపు గంగమ్మ, మండలపు సులోచన, అడుసుమిల్లి రాము, చిన్నాల భూషణం పాల్గొన్నారు.

రూ. 6.72 లక్షల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం



సోమవరప్పాడు న్యూ దాబా వద్ద పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

దెందులూరు: మండలంలోని జాతీయ రహదారిపై సోమవరప్పాడు న్యూ దాబా వద్ద బుధవారం విజిలెన్స్ జిల్లా ఎస్పీ కరణం కుమార్ ఆదేశాల మేరకు విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. విజయవాడ నుంచి కాకినాడ వెళ్తున్న ట్రక్ ఆటోను ఆపి అందులో ఉన్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 6.72 లక్షలు ఉంటుందని సోమవరప్పాడు వీఆర్వో ప్రసాద్, విజిలెన్స్ కానిస్టేబుల్ వాసు తెలిపారు. సోమవరప్పాడు వీఆర్ఏ వెంకటేశ్వరరావు ఉన్నారు.

వైభవంగా సర్వేశ్వరస్వామి కల్యాణోత్సవం ప్రారంభం

నిడమర్రు: ఎనికేపల్లిలో సర్వేశ్వరస్వామి కల్యాణోత్సవం బుధవారం నుంచి వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, ప్రాంగణంలోని మండపాలను పూలమాలలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం రాత్రి స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కటికి వెంకటరత్నం తెలిపారు. సర్పంచ్‌ల ఛాంబర్ జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, సూర్యావతి దంపతుల ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవం జరుగుతుందన్నారు.

పెన్షన్ అందజేత



మెట్ట రంగారావు డయాలసిస్ పెన్షన్ రూ. 10వేలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

దెందులూరు: కులం, మతం, పార్టీ, వర్గాలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కొవ్వలి సర్పంచ్ ఇంటేటి మధులతా గంగాధర్ అన్నారు. బుధవారం కొవ్వలిలో టీడీపీ కార్యకర్త మెట్ట రంగారావుకు డయాలసిస్ పెన్షన్ రూ. 10వేలు వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కాటి సుధాకర్, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము ఆధ్వర్యంలో అందజేశారు. ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి, గొరిపర్తి రంగారావు, పోలయ్య, రమాదేవి తదితరులున్నారు.

పంటకోత ప్రయోగం

గణపవరం: వ్యవసాయ శాఖ అధికారులు పంటకోత ప్రయోగాలు చేపట్టారు. ప్రస్తుతం చిలకంపాడులో రైతులు రబీ కోతలు ప్రారంభించారు. ఇంత వరకూ నిర్వహించిన నాలుగు ప్రయోగాల్లో ఎకరాకు 58 బస్తాల పైగా దిగుబడి వస్తున్నట్టు లెక్కకట్టారు. వంతుల వారీగా రైతులకు సరిపడ నీరు అందించడంతో పంట బాగా పండిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి పథకాలు దోహదం



గుండుగొలనులో అక్కచెల్లెమ్మలకు ఆసరా చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



గోపీనాథపట్నంలో ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- గోపీనాథపట్నం, గుండుగొలనులో వైఎస్సార్ ఆసరా సభలు

ఉంగుటూరు: పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పథకాలు దోహదపడుతున్నాయని. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం గోపీనాథపట్నం కొట్టు వెంకటేశ్వరరావు, సరస్వతీ కల్యాణ మండపంలో ఆసరా సభ నిర్వహించారు. ఈ సభలో 398 డ్వాక్రా సహాయ సంఘాలకు చెందిన 4,012 మందికి రూ.4.42 కోట్ల చెక్కులను వాసుబాబు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. వాసుబాబు మాట్లాడుతూ సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వలంటీరు వ్యవస్థను తీసుకువచ్చి పాలన గ్రామస్థాయి వరకు తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ దళిత, బీసీ వర్గాలకు ఎన్నో పథకాలు అమలుచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. డీసీఎం వైస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకూ రూ.25 వేల కోట్లు మహిళల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల మండల అధ్యక్షుడు పెనుగొండ బాలకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, చేబ్రోలు సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఏపీవో పద్మావతి పాల్గొన్నారు. తొలుత నవరత్నాలతో వేసిన రంగవల్లులను వాసుబాబు పరిశీలించారు. సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు.

మహిళా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం

భీమడోలు: మహిళా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. వైఎస్సార్ ఆసరా వారోత్సవాల ముగింపు సమావేశం గుండుగొలను రైతు సహకార వేదికపై బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమంలో భాగంగా గుండుగొలను, కొరుకొల్లు గ్రామాల్లోని 311 డ్వాక్రా సంఘాల మహిళకు రూ.2,70,23,815 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. తొలుత దేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. భీమడోలు ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, వైస్ ఎంపీపీ డోకల వాసంతి, ఎంపీటీసీలు వెంకటేశ్వరమ్మ, నత్తా నాగిని జ్యోతి ప్రజ్వలన చేసారు.ఉప సర్పంచ్, పార్టీ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుబాబు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి రూ.40కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి మహిళా సాధికారతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, మాజీ దేవస్థానం పాలక వర్గం సభ్యుడు చిలువూరి సత్యనారాయణరాజు, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీడీవో జీఎల్ఎస్‌వీ రాఘవన్, తహసిల్దార్ షంషూద్దీన్, గ్రామ ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్; వైఎస్ ఎంపీపీ డోకల వాసంతి, ఎంపీటీసీలు వెంకటేశ్వరమ్మ, నత్త నాగిని, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు జహీర్, ఏపీఎం పి.సురేష్, కోడూరుపాడు సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు, నాయకులు పిప్పర సుబ్బరాజు, బొబ్బిలి శ్రీను, గొటికల మురళీ, నల్ల శ్రీను, నల్ల శంకర్, కార్యకర్తలు, ముత్యాల నరసింహారావు, మహిళలు పాల్గొన్నారు.

నేటి నుంచి రాట్నాలమ్మ తిరునాళ్లు



ప్రత్యేక అలంకరణలో రాట్నాలమ్మవారు

పెదవేగి: భక్తుల పాలిట కల్పవల్లిగా ప్రసిద్ధికెక్కిన మండలంలోని రాట్నాలకుంటలో రాట్నాలమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏటా ఎంతో అట్టహాసంగా నిర్వహించే ఈ తిరునాళ్లకు జిల్లా నుంచే కాక రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారు. ఏప్రిల్ 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ ఉత్సవాల సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ చళ్లగొళ్ళ వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి ఎన్ సతీష్, కమిటీ సభ్యులు రాట్నాలమ్మ దేవస్థానాన్ని ముస్తాబు చేశారు. ఏటా చైత్రశుద్ధ పౌర్ణమి నుంచి ఐదు రోజుల పాటు అమ్మవారి తిరునాళ్లు వైభవంగా నిర్వహిస్తారు. 6వతేదీన అమ్మవారు బాలా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 4.03 గంటలకు దేవస్థానంలో ఉత్సవాలు కొఠారు రామచంద్రరావు, రాణి దంపతులతో కలశ స్థాపనతో తిరునాళ్ళు ప్రారంభమవుతాయి. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, వివిధ సాంస్కృతి ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

పేదల పెన్నిధి బాబూ జగ్జీవన్‌రామ్

ఉంగుటూరు: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. గోపీనాథపట్నం దళితవాడలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సుబ్బారావు దంపతులతో నిర్మించిన బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే వాసుబాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని దివంగత గంట కొండలరావు, ఆదిలక్ష్మి దంపతుల పేరిట గంటా సుబ్బారావు, శ్రీలక్ష్మి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ దళిత, పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేసి పేదల పెన్నిధిగా కీర్తి నిలిచారన్నారు. విగ్రహ దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, డీసీఎంఎస్ ప్రెసిడెంటు వేంద్ర వెంకటస్వామి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి మంగరావు, సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి, గంట సుబ్బారావు పాల్గొన్నారు. నారాయణపురం హైస్కూలు వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జయంత్యుత్సవం నిర్వహించారు.విద్యార్థులకు ఎంపీటీసీ బండారు నాగరాజు పుస్తకాలు, పెన్నులు పంచారు. కాగుపాడులో చైతన్య ఎమర్జెన్సీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచి కడియాల సుధీష్ణ చిట్టిబాబు ప్రారంభించారు. నీలాద్రిపురంలో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని సర్పంచి చదలవాడ రాజేంద్ర ఆవిష్కరించారు. మాజీ సర్పంచి చదలవాడ ఆనందరావు, సొసైటీ డైరెక్టరు సురే ఏడుకొండలు పాల్గొన్నారు.



గోపీనాథపట్నంలో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, నాయకులు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

పెదవేగి : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలంలోని కొండలరావుపాలెంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు తదితరులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏలూరు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విజయరాయి సొసైటీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ (పెద్ద బాబు), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు, ప్రజలు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవ చిరస్మరణీయం

పెదవేగి : గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపురంలో దళిత నాయకులు యర్రా నాగమల్లేశ్వరరావు, మద్దుల స్వామిదాసు, యర్రా సురేష్, కొల్లూరు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దానం రమణ, దోమతోటి సంజీవరావు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం కోసం జగ్జీన్‌రామ్ కృషి

భీమడోలు: దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని పలువురు వక్తలు కొనియాడారు. భీమడోలు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్ సేవా దళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భారతావనికి మార్గదర్శకులు

దెందులూరు: జగ్జీవన్‌రామ్ భారతవనికి మార్గదర్శకులని దెందులూరు తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య అన్నారు. బుధవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రియ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గాయత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగులదేవునిపాడులో బీఎస్ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో బీ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల శేఖర్, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ కే.మురళి, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సొంగా శామ్యూల్ పాల్గొన్నారు.

పెదపాడు మండలంలో..

పెదపాడు : బాబూ జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాన్ని ఏపూరు, పునుకొల్లు తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ దెందులూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్తపల్లిలో చోడగిరి బిక్షాలు మురళీకృష్ణ మాదిగ, చొదిమెళ్ల వీరయ్య, మాజీ ఎంపీపీ నిమ్మకూరి కిరణ్‌కుమార్, చోడగిరి భిక్షాలు, సర్పంచ్ చోడగిరి రామకృష్ణ పాల్గొన్నారు. పునుకొల్లులో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

ఉంగుటూరు: జగనన్నే మా భవిషత్తు పోస్టరును ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ బుధవారం గోపీనాథపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎం ఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, వైసీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి పాల్గొన్నారు.

కొత్త ట్రాక్టర్‌ను నడిపిన వాసుబాబు

భీమడోలు: పంచాయతీలు చెత్త నుంచి సంపదను సృష్టించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గుండుగొలను పంచాయతీ నిధులు రూ.9లక్షలతో నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను బుధవారం వాసుబాబు ప్రారంభించారు. కొద్దిసేపు ట్రాక్టర్‌పై మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన సందడి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు. పంచాయతీలు చెత్తను ఆర్థిక వనరులుగా మార్చుకోవాలన్నారు.

స్పందన ఫిర్యాదుపై తహసీల్దార్ విచారణ

దెందులూరు: చల్లచింతలపూడికి చెందిన రైతు ఎంవీ సత్యనారాయణ పొలం వివరాలు ఆన్‌లైన్ అవడం లేదని స్పందనలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తహసీల్దార్ ఏవీ నాంచారయ్య చల్లచింతలపూడికి వెళ్లి ఫిర్యాదు చేసిన ఎన్‌వీ సత్యనారాయణను కలిశారు. పొలం పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఫిర్యాదుకు సంబంధించి వివరాలు అడిగి సంబంధిత పత్రాలను పరిశీలించారు. వీఆర్వో చంద్రం తదితరులున్నారు.

ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించాలి

నిడమర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ప్రతి గడపకూ వెళ్లి వివరించాలని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 14 గ్రామ సచివాలయాల వద్ద ఈనెల 1 నుంచి ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్తు సన్నాహక శిక్షణ తరగతులు బుధవారం చానమిల్లి, అడవికొలనులో నిర్వహించిన సమావేశాలతో ముగిసాయి. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లుకు, గృహసారథులకు జేఎంబీ కిట్స్ సత్యకుమార్ పంపిణీ చేసారు. ఈనెల 7 నుంచి 21 వరకూ ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికీ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ శ్రేణులు సంయుక్తంగా వెళ్లాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయం సేకరించి-ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను విస్తృతంగా ప్రచారం చెయ్యాలన్నారు. సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, సర్పంచ్ సద్యాల ప్రసాదు, ఎంపీటీసీలు మజ్జి శ్రీను, కొత్తల సింహాచలం, గ్రామపార్టీ అధ్యక్షులు గరికిపాటి సాయిరాం, పాపోలు సుబ్బారావు,గంధం సుభాష్ తదితరులున్నారు.



అడవికొలను జేఎంబీ కిట్స్ పంపిణీ చేస్తున్న నేతలు

అర్హులకు సంక్షేమ పథకాల అమలే లక్ష్యం



పెదపాడు మండలం కొక్కిరపాడులో పథకాల బ్రోచర్‌ను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం 120 రోజుల కార్యక్రమం పెదపాడు మండలం కొక్కిరపాడులో నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొక్కిరపాడు గ్రామ సచివాలయం-2 పరిధిలో ప్రతి గడపకూ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా అంటూ ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకుంటున్నారు. అర్హత ఉండి పథకాలు అందకుంటే వారి వివరాలు సేకరించి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా సమీపంలోని మొక్కజొన్న తోటలో కూలీలను ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీలో పర్యటించి అక్కడ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను 90శాతంపైగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పూర్తిచేసిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుంటే పచ్చ పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నా యని చెప్పారు. ఎల్లో మీడియా చేపట్టే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గృహ సారథులు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ద్వారా ఈనెల 7 నుంచి ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను వివరించాలన్నారు. స్థానిక సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి, పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, పెదపాడు జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, బత్తుల ఏసురాజు మాదేపల్లి సర్పంచ్ ప్రభుదేవ, యూత్ నాయకుడు తంబి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శలు

పెదవేగి : వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి వారికి కొండంత అండగా నిలిచారు. పెదవేగి మండలం కొండలరావుపాలెంకు చెందిన తుందుర్తి వీరాస్వామిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వారికి భరోసా ఇచ్చారు. అమ్మపాలెంకు చెందిన వాస వెంకటేశ్వరరావును, చందు సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. విజయరాయి సొసైటీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ, ఎంపీపీటీసీ దేవళ్ళరాజు రాధిక,రాజశేఖర్, గంటా ప్రసాదరావు, అమ్మపాలెం సర్పంచ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కె కన్నాపురంలో గడపగడపకు మన-ప్రభుత్వం

పెదవేగి : మండలంలోని కె.కన్నాపురంలో గురు వారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు పెదవేగి మండల సచివాలయ కన్వీనర్ కేశన సతీష్ చెప్పారు. గురువారం పెదవేగి మండలం కె కన్నాపురం సచివాలయ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.